- ఐఐటీయన్లకూ అత్తెసరు ప్యాకేజీనే!
- 10శాతం వరకు పెరిగిన టర్మ్ ఇన్సూరెన్స్
- సీబీఐ స్వతంత్రతపై సుప్రీం కోర్టుకు తృణమూల్
- తొలి మహిళా ట్రాన్స్‌జెండర్ ఎస్‌ఐగా మన్వీ
- మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రిస్క్రిప్షన్లు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 11.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 16 ‖ వెల (Price) రూ.6.50


పంచమి

గురువారం, సూర్యోదయం: 5-49, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి ఉదయం 10-03 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: పూర్వఫల్గుణి పగలు 1-03 వరకు, తదుపరి ఉత్తరఫల్గుణి. వర్జ్యం: రాత్రి 9-12 నుంచి రాత్రి 11-00 వరకు. రాహుకాలం: పగలు 1-59 నుంచి పగలు 3-37 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-10 నుంచి ఉదయం 11-03 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-16 వరకు. అమృతకాలం: ఉదయం 5-55 నుంచి ఉదయం 7-42 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..




ఓయూలో నిరసన తెలుపుతున్న విద్యార్థిని చుట్టుముట్టి పోలీసుల పిడిగుద్దులు



జీ-తెలుగు రిపోర్టర్ శ్రీచరణ్‌ను లాక్కెళ్తున్న పోలీసులు





జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ సచివాలయం మీడియా పాయింట్ వద్ద జర్నలిస్టుల నిరసన

ఓయూలో ఉద్యమకాలం నాటి దృశ్యం

# పోలీసుల ఉక్కుపాదం

- జర్నలిస్ట్ శ్రీచరణ్‌కు కేటీఆర్ పరామర్శ



పోలీసుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జీ న్యూస్ రిపోర్టర్ శ్రీచరణ్‌ను బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ ద్వారా ఫోన్‌లో పరామర్శిస్తున్న కేటీఆర్

## ఆంక్షల వలయంలో ఆర్ట్స్ కాలేజీ.. హాస్టళ్లలోకి చొరబడి అరెస్టులు

## జర్నలిస్టులపైనా విరుచుకుపడిన పోలీసులు.. గల్లాపట్టి లాక్కెళ్లి దౌర్జన్యం

- కొనసాగుతున్న నిరుద్యోగుల ఆందోళనలు
- కోదండరాం ఇంటి ముట్టడికి విద్యార్థుల పిలుపు
- సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనానికి యత్నించిన విద్యార్థులను చుట్టుముట్టి పోలీసుల పిడిగుద్దులు
- మద్దతిచ్చిన నాయకులనూ పట్టుకెళ్లిన పోలీసులు
- కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులపైనా దాష్టీకం
- లైవ్ ఇస్తున్నవారినీ ఈడ్చుకెళ్లిన పోలీసులు
- జర్నలిస్టులు, ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం
- రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తున్నదా?
- ఇదేనా ప్రజాపాలన అంటూ విమర్శలు!

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 10 : ఉస్మానియా విశ్వవిద్యాలయంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. ఎన్నో పోరాటాలకు వేదికైన ఓయూలో మరోసారి రాజుకున్న ఉద్యమ వేడిని అణచివేసేందుకు నిర్బంధకాండ కొనసాగిస్తున్నది. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు కొన్ని రోజులుగా నిరసన జ్వాల రగిలిస్తుండగా, డీఎస్సీ వాయిదా కోసం అభ్యర్థులు రెండు రోజులుగా ఆందోళనలను ఉధృతం చేశారు. రాష్ట్రంలోని 2వ పేజీలో



## మీడియా స్వేచ్ఛను కాలరాస్తారా?

- జర్నలిస్టుల అరెస్టులు సరికాదు
- వార్తలు కవర్‌చేయడం వారి తప్పా?
- రాష్ట్రంలో అప్రకటిత నిర్బంధం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

2

## కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు నీలా రియల్ వ్యాపారులా?



నిరుద్యోగులను కిరాయి మనుషులంటావా?

ఏపీలో సాధ్యమైన 1:100 ఇక్కడెందుకు కాదు

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రవీణ్‌కుమార్ ఫైర్ 2

# గురుకుల బదిలీల్లో రచ్చ



బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో బదిలీల కౌన్సెలింగ్ కోసం బుధవారం అర్ధరాత్రి వరకు వేచి ఉన్న గురుకుల టీచర్లు

## కౌన్సెలింగ్ తీరుపై టీచర్ల ఆగ్రహం

## అర్ధరాత్రి వరకు సాగిన ఆందోళన

## పోలీసుల రంగప్రవేశంతో ఉద్రిక్తత

- బదిలీ కావాలంటే ఉండండి.. లేదంటే వెళ్లిపొండి
- ఇదీ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ బెదిరింపు!
- ఖాళీల్లో తప్పులు.. రాత్రికి రాత్రే జోన్ల మార్పు
- టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కూ ఒకే రోజు నిర్వహణ
- బదిలీల్లో గందరగోళం.. టీచర్ల పడిగాపులు

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): ఖాళీలను సక్రమంగా చూపలేదు.. చూపినవాటిల్లోనూ తప్పులు.. ఇక రాత్రికి రాత్రే మారిన జోన్లు.. ఇదేంటని టీచర్లు అడిగితే బదిలీలు కావాలంటే ఉండండి.. లేకపోతే వెళ్లిపోండి అని హూంకారం! ఆందోళనకు దిగితే పోలీసులతో బెదిరింపులు! ఇదీ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీల్లో బదిలీల పరిస్థితి. గురుకుల 10వ పేజీలో



లింగయ్య



మోతె రాజు

## మరో ఇద్దరు రైతుల ఆత్మహత్య

అప్పులు తీర్చలేక బలవన్మరణాలు

జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో ఘటనలు 12




## కోటి టన్నులూ కరువాయె!

కాంగ్రెస్ వచ్చాక ధాన్యం కొనుగోళ్లలో తిరోగమనం

ఈ ఏడాది 95.34 లక్షల టన్నులకే పరిమితం 12

గతంలో ఏటా కోటి టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు



## మధుమేహులకు లేజర్ బ్యాండేజీ

రక్తంలో గ్లూకోజ్ స్థాయిల కోసం రోజూ చేసే సూది పరీక్షకు చెక్

స్వేదం ఆధారంగా గ్లూకోజ్ స్థాయిలను నిర్ధారించే ప్లాస్టర్ 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb CHICKEN

సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹ 70

| | |
|---|---|
| ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 105 | డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 184 |
| రిటైల్ లైవ్ బర్డ్ కిలో 127 | స్కిన్‌లెస్ కిలో 210 |

Conditions Apply.


## యూట్యూబర్ ప్రణీత్ అరెస్ట్

అమెరికాకు పారిపోతుండగా బెంగళూరులో పట్టుకున్న పోలీసులు

డార్క్ కామెడీ పేరుతో తండ్రీకూతురు వీడియోపై అసభ్యకర కామెంట్లు

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): ఓ తండ్రి, కూతురు ఆడుకుంటున్న వీడియోపై నీచమైన కామెంట్లు చేసిన యూట్యూబర్ ప్రణీత్ హనుమంతును పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అమెరికాకు పారిపోతుండగా బెంగళూరులో అతడిని హైదరాబాద్ పోలీసులు 11వ పేజీలో



## అమాస చీకట్లో.. బడినిద్ర!

దెయ్యాలు లేవని నిరూపించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రయత్నం

ఒంటరిగా నిద్రించి విద్యార్థుల్లో ధైర్యం నింపిన టీచర్ రవీందర్‌రెడ్డి 12

## భూసేకరణ బాధ్యత కలెక్టర్లదే

రైతులతో స్వయంగా వారే మాట్లాడి ఒప్పించాలి

పరిహారంపై మానవతాదృక్పథంతో వ్యవహరించాలి

అటవీ భూములకు బదులుగా ప్రభుత్వ భూములు

జాతీయ రహదారులపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ): జాతీయ రహదారులకు భూసేకరణ విషయంలో మానవీయతతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత మొత్తం రైతులకు దక్కేలా చూడాలని చెప్పారు. తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూసేకరణ ఎందుకు ఆలస్యమవుతున్నదని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువగా ఉండటం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండటంతో 11వ పేజీలో



## డీజీపీగా జితేందర్

బాధ్యతలు స్వీకరించిన 1992 బ్యాచ్ ఐపీఎస్

హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రవిగుప్తా

## 15 మంది ఐపీఎస్‌ల బదిలీ

గ్రేహౌండ్స్ అదనపు డీజీగా స్టీఫెన్ రవీంద్ర

విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు సీవీ ఆనంద్ 10

## ఐదుగురే విద్యార్థులు నలుగురు ఉపాధ్యాయులు

విద్యార్థులు లేని పాఠశాలకు బదిలీలు

రంగారెడ్డి విద్యాశాఖ నిర్వాకం 10

## బీసీ సంక్షేమశాఖలో ఇష్టారాజ్యంగా పోస్టింగులు

అర్హతలు లేకున్నా అదనపు బాధ్యతలు 10

# ముస్లిం మహిళలకూ భరణం

మతంతో సంబంధం లేదు..సెక్షన్ 125 వారికీ వర్తిస్తుంది

ఇంటిబాగు కోసం మహిళలు చేస్తున్న త్యాగాన్ని గుర్తించాలి

కుటుంబం కోసం ఎంతోమంది ఇంటికే పరిమితమవుతున్నరు

భార్యకు ఆర్థిక సాధికారతను కల్పించాల్సిన బాధ్యత భర్తదే

బ్యాంకు ఉమ్మడి ఖాతా, ఏటీఎం పిన్ షేర్ చేయాలి 7

ముస్లిం మహిళకు భరణంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**భరణం మహిళల హక్కు**

**దాతృత్వం ఎన్నటికీ కానేకాదు**

విడాకులు ఇచ్చిన మహిళకు పురుషుడు ఇచ్చే భరణం దాతృత్వం ఏమాత్రం కాదని, అది ఆమె ప్రాథమిక హక్కు అని దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. మతంతో సంబంధం లేకుండా విడాకుల తర్వాత ప్రతి మహిళా భరణానికి అర్హులేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ముస్లిం మహిళలకు భరణం ఇచ్చే విషయంలో బుధవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహలతో కూడిన ధర్మాసనం సంచలన తీర్పునిచ్చింది.



## అదానీకి ఎట్లిస్తరు?

- హైదరాబాద్ పాతబస్తీ పవర్ అదానీకి ఇవ్వొద్దు
- నష్టాల సాకుతో ప్రైవేటీకరించడం సరికాదు
- తెలంగాణ పవర్ జేఏసీ నాయకుల డిమాండ్

హైదరాబాద్, జూలై 10 (నమస్తే తెలంగాణ) : పాతబస్తీ విద్యుత్తు బిల్లుల సేకరణను ప్రైవేట్ కంపెనీ అయిన అదానీ గ్రూప్‌నకు ఇవ్వడాన్ని విద్యుత్తు ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ ప్రతినిధి బృందం బుధవారం దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎండీ 12వ పేజీలో